క్లుప్తంగా

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



అవగాహన కల్పిస్తున్న ఏసీపీ రమేష్

రాజాపేట : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఏసీపీ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని బేగంపేట గ్రామంలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనీల్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ జెల్ల భిక్షపతి గౌడ్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

మోత్కూరు : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మున్సిపల్ కేంద్రంలోని అగస్త్య ఆస్పత్రిలో గురువారం అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ ఎస్ఐ భీముడు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది జి.వెంకటేశ్వర్లు, డి.అర్వపల్లి, బి.రవీందర్, అమరేందర్‌రెడ్డి, ఎం.డి.సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టకు చేరిన పాదయాత్ర



యాదగిరిగుట్ట : అభివాదం చేస్తున్న పాదయాత్ర బృందం

యాదగిరిగుట్ట: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్ర గురువారం యాదగిరిగుట్టకు చేరుకుంది. ఈ సందర్భంగా వైకుంఠద్వారం వద్ద పాదయాత్ర బృందం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లమల్ల కృష్ణ, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి బురగు నవీన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

పాదయాత్రకు స్వాగతం

భువనగిరి: బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్వై ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట వరకు చేపట్టిన పాదయాత్ర గురువారం రాయగిరి గ్రామానికి చేరుకుంది. పాదయాత్రకు రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి నాయకులు నోముల పరమేశ్వర్‌రెడ్డి, సందేల సుధాకర్, మహేంద్ర, సామ రాజేందర్‌రెడ్డి, కుతాడి సురేష్, వల్లమల్ల కృష్ణ,స్వామి, నవీన్, వెంకట్‌గౌడ్, ప్రశాంత్ తదితరులుపాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని వినతి

భువనగిరిటౌన్ : పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామలింగంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామచందర్, రవి, నర్సింహ, రాజయ్య, శాంతమ్మ, వరమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

బొమ్మలరామారం : పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీమాలిని తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్ అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ అనురాధ, కార్యదర్శులు, రామకృష్ణ, తిరుమల చారి, స్వప్న పాల్గొన్నారు.

మహా సభ పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 8వ వార్షికోత్సవ మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం ఆర్ఎంపీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివ కిరణ్, శ్రీనివాస్, మురహరి, వెంకటయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

మోత్కూరు : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని హరితసేన మహిళా కమిటీ సభ్యులు అన్నారు. మున్సిపల్ కేంద్రంలో గురువారం హరితసేన మహిళా కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం మోత్కూరు మున్సిపల్ హరిత సేవా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా కట్ట ఇంద్రజ్యోతిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు దబ్బెటి శైలజ గౌడ్ పాల్గొన్నారు.

పడకేసిన పల్లె పాలన

- పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన
- నిధుల లేమితో పరిష్కారం కాని సమస్యలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



సాయిగూడెంలో చెత్త చెదారంతో నిండిన మురుగు కాలువ

ఆలేరురూరల్ : గ్రామ పంచాయతీల్లో ఏడాది క్రితం సర్పంచుల పాలన ముగిసింది. అప్పటి నుంచి మండలంలోని 14 గ్రామాల్లో ప్రత్యేక అధికారులే పాలన నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం, జనరల్ ఫండ్స్ పరిస్థితి కూడా అంతంతమాత్రంగా ఉండడంతో పంచాయతీల పాలన భారంగా మారింది. దీంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోక పరిస్థితి అధ్వానంగా తయారైంది. పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు సైతం నామమాత్రంగా పని చేస్తున్నారన్న విమర్శలున్నాయి. దీంతో గ్రామాల్లోని సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం..

మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించింది. అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించేవారు కరువయ్యారు. దీంతో గ్రామాల్లోని మురుగు కాలువలు పూడిక తీయక దుర్వాసన వస్తున్నాయి. వీధుల్లో చెత్త సేకరణ చేయకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకపోతోంది. కొన్ని నెలలుగా బ్లీచింగ్ కూడా చల్లించడం లేదు. దీంతో ఈగలు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. వాటర్ ట్యాంకులు, చెత్త సేకరించే ట్రాక్టర్లకు డీజిల్ పోసే పరిస్థితి లేక మూలనపడ్డాయి. ఈఎంఐ చెల్లింపులు కూడా నిలిచిపోతున్నాయని పలువురు కార్యదర్శులు వాపోతున్నారు. అదేవిధంగా వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుగానే పైప్‌లైన్ లీకేజీలు, బోర్లు, బోరు మోటార్లు మరమ్మతులు చేయించాల్సి ఉంటుంది. కానీ ఆ పనులేమి చేయలేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికే శ్రీనివాస్‌పురం, పటేల్‌గూడెం, సాయిగూడెం గ్రామాల్లో మిషన భగీరథ నీరు రావడం లేదు. దీంతో ఆ గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

పట్టించుకోవడం లేదు



గ్రామాల్లో డ్రెయినేజీలు పూడిక తీయడం లేదు. మురుగు కాలువలు నిండిపోయి మురుగునీరంతా రోడ్ల పైకి వస్తుంది. వీధుల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు.

– బైరి మహేందర్, సాయిగూడెం

అధికారుల పర్యవేక్షణ కరువైంది



మండలంలోని పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. పారిశుద్ధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించే వారు కరువయ్యారు. పాలకవర్గం లేకపోవడం.. ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– జంపాల సత్యనారాయణ, మందనపల్లి

నిధుల కొరత ఉంది



గ్రామాల్లో పంచాయతీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధుల కొరత ఉంది. పన్నులు, అద్దెల రూపంలో వచ్చే ఆదాయంతో కొన్ని సమస్యలు పరిష్కరిస్తున్నాం. సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీడీఓ, ఆలేరు

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి : ప్రభుత్వ విప్

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ పార్టీ నేతల పై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పై కావాలనే హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జ్ షీట్ దాఖలు చేశారని ఆరోపిస్తూ గురువారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈడీని అడ్డుపెట్టుకుని కక్ష సాధింపు చర్యకు పూనుకుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనువాసరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, యాస లక్ష్మారెడ్డి, ఎల్లంల సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేస్, మల్లేశం గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఆత్మకూరు(ఎం) పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతరావు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌డీసీసీ బ్యాంక్ సేవలను గ్రామీణ ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్‌డీసీసీ 38వ బ్రాంచ్‌ను కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. రైతులు బ్యాంక్ ద్వారా రుణాలను తీసుకుని అభివృద్ధి చెందాలన్నారు. డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనువాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాబార్డు జిల్లా మేనేజర్ ఎం. వినయ్‌కుమార్, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్‌లు లింగం యాదవ్, సంపత్‌రెడ్డి, సైదులు, జిల్లా సీఈఓ రావులపాటి శంకర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, మేనేజర్లు అమరేందర్‌రెడ్డి, స్నేహలత, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఆలేరురూరల్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండలంలోని బాహదూర్‌పేట గ్రామంలో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎ.ఎజాజ్, వట్టిపల్లి సిద్దిరాజు, కూళ్ల నర్సింహులు, శ్రీనివాస్, ఆంజనేయులు, ముదిగొండ శ్రీకాంత్, కూళ్ల సిద్దులు, పేరపు సిద్దులు పాల్గొన్నారు.

దేశమంతటా గులాబీ జెండా ఎగరడం ఖాయం



యాదగిరిగుట్ట: మాట్లాడుతున్నగొంగిడి సునీత, పక్కన బూడిద భిక్షమయ్యగౌడ్, క్యామ మల్లేష్



బీబీనగర్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదగిరిగుట్ట: రాబోయే రోజుల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మె ల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలు మళ్లీ కేసీఆర్ కావాలంటున్నారన్నారు. సమావేశంలో పార్లమెంట్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్ , మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, కసావు శ్రీనివాస్‌గౌడ్, పాపట్ల నరహరి, మిట్ట వెంకటయ్యగౌడ్, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి, మాజీ సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, పుల్లయ్యగౌడ్, అజ్జు, సతీష్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

బీబీనగర్: ప్రజా సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందనన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కార్యకర్తలు తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, రైతు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, కవితానరేందర్‌రెడ్డి, వెంకటకిషన్, ప్రభాకర్, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



భువనగిరి: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రేఖబాబు రావు



చౌటుప్పల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్, సింగిల్‌విండో చైర్మన్లు

భువనగిరి: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖబాబురావు అన్నారు. గురువారం మండలంలోని నమాత్‌పల్లి, నందనం, అనాజీపురం, రెడ్డి నాయక్ తండా, సురేపల్లి, బొల్లేపల్లి, వడపర్తి, బస్వాపురం, పెంచికల్‌పహాడ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్, పిట్టల రజిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల కమిటి అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు నాగయ్య, జంగయ్య, మంగ ప్రవీణ్, శంకర్‌బాబు, కొండల్, స్వామి, అశోక్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సెక్రటరీ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, సీఈవో ఎరుకల రమేష్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, వెల్ల రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజు, సుర్వి నర్సింహ, డైరెక్టర్లు చంద్రకళ, దూర్క కృష్ణ, సంజీవరెడ్డి, పబ్బు శ్రీకాంత్, రూపమ్మ, వెంకట్‌రెడ్డి, నవీన్, యాదిరెడ్డి, వెంకటేశం, వెంకట్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని మసీదుగూడెం, నక్కల గూడెం, పెద్దకొండూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దత్తయిపల్లి, వెంకటపురం, మాదాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో యాదగిరి, జెస్సిక, శంకర నాయక్, భాస్కర్ రెడ్డి, అయిలయ్య, మోహన్ బాబు, శ్రీనువాస్, రఘు, పట్టు నాయక్ పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని వలిగొండ మార్కెట్ డైరెక్టర్ దిండిగాల సత్తయ్య అన్నారు. గురువారం బాచుప్పల గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నకిరేకంటి రాములు, నారాయణ, బాచుప్పల మాధవి, దోమల నరసింహ, ముక్కాముల స్వామి, మల్లయ్య, లక్ష్మమ్మ, నగేష్, యాదయ్య, మైశయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం జాని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామీ, మల్లం సాలయ్య, కాల్కురి చంద్రయ్య, ముత్యాలు, భిక్షం, శంకరయ్య, నర్సింహ, నగేష్ శ్రీలత, సుగుణమ్మ, అంజమ్మ, మహిళ సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ.. ప్రతి పౌరుడి బాధ్యత

- ఎమ్మెల్యే మందుల సామేల్



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : రాజ్యాంగ రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండలంలోని దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాలలో జై భీమ్, జై సంవిధా న్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను, భారత రాజ్యాంగాన్ని కాలరాస్తుందని విమర్శించారు. మహాత్మాగాంధీ అనుసరించిన శాంతి, అహింసా సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకుని రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య పరుస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, మాజీ సర్పంచ్ సూదగాని పాండు, గుండు యాదగిరి, డెంకల నరేష్, నారమల్ల రవి, వెలుగు మత్స్యగిరి, వెలుగు సతీష్, ముక్కెర్ల సోమయ్య, భిక్షపతి, తొంట భిక్షం తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పాలడుగు గ్రామంలో బోరు వేసే పనులను గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంపెల్లి లలిత, గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, మాజీ సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, వీరయ్య, రాచకొండ బాలరాజు, ఎడ్ల భగవంత్, గంగుమల్లు, బద్దం సత్తిరెడ్డి, వల్లపు సైదులు, మహేష్, గోరయ్య, నామ్‌దేవ్, వహీద్, రోశయ్య, పురుషోత్తం, నర్సప్ప, అంతటి వెంకన్న, కొసన మత్స్యగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



సంస్థాన్ నారాయణపురం: బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాల హెచ్‌ఎం జి. శైలజ అన్నారు. గురువారం మండలంలోని రాఘవాపురంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జి. మహేశ్వరి, సిబ్బంది ఎస్. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలో పుట్టపాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు యల్లయ్య, హనుమంతు, ఉపాధ్యాయులు విమల,హేమలత, పద్మావతి, శ్రీనివాసులు, సునీత పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం, మాసాన్‌పల్లి, అనంతారం గ్రామాల్లో గురువారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయులు గిరివర్ధన్, వెంకట్‌రాంరెడ్డి, హేమలత, సుధారాణి, వెంకటేష్, భాను ప్రకాష్, సాయి శశాంక్, గంధం చంద్రకళ, బాలరాజు, వేణు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు, ఆరెగూడెం, మహబూబ్‌పేట, వర్టూర్, మోటకొండూర్ గ్రామాల్లో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజగోపాల్, ప్రభాకర్‌రెడ్డి, అండాలు, భాగ్యశ్రీ, రాజశేఖర్ రెడ్డి, భవాని, సుధారాణి, విశ్వరూపం, మల్లేశం, శ్రవణ్‌కుమార్, ఫరూక్ శ్రీలత, రమేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని దుబ్బాక గ్రామంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రత్యేకతలు, విద్యార్థులు సాధించిన ప్రగతిని తెలియజేసే కరపత్రంను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దొడ్డి స్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కొలను లలిత, ఏఏపీసీచైర్మెన్ తుమ్మల పల్లవి ఉపాధ్యాయులు రేణుక, ధనమ్మ, రవి, అంగన్‌వాడీ టీచర్ సరళ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆకలి టెస్ట్ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ జంగమ్మ, తల్లులు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎండీ.పాషా, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, గడ్డం వెంకటేశం, కలకుంట్ల శివ, నెల్లికంటి నర్సింహ, భిక్షపతి, దేవయ్య, కోటయ్య, మాంద్ర శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) భువనగిరి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీల సమావేశం గురువారం నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మల్లేశం, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఎలిమినేటి జహంగీర్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా మరికొండ మల్లేశం, ఉపాధ్యక్షులుగా చింతపండు రాజు, ఎండీ సుజాయుద్దీన్, గుర్రాల శివ, ప్రధాన కార్యదర్శిగా కందుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా సోమ రాజిరెడ్డి, గోపే మహేష్, ఎండి జాకీర్, కోశాధికారి జి శ్రీధర్,కార్యవర్గ సభ్యులుగా ఎండీ మహమూద్, బి శ్రీనివాస్ రెడ్డి, ఎండీ సలావుద్దీన్, గాయపాక శివకుమార్ ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా పాములపర్తి లక్ష్మీనారాయణ చారి, ఉపాధ్యక్షులుగా ముద్దం ఉదయ్ కుమార్ రెడ్డి, మాడుగుల శంకర్, ఎండీ ముజీబ్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీచరణ్, సహాయ కార్యదర్శులుగా మెరుగు అనిల్, కూరెళ్ల శ్రీనివాస చారి, వీరెల్లి రమేష్, కోశాధికారిగా నిమ్మల సురేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా కోనేటి చంద్రమౌళి, ఎండి ఖదీర్, మహంకాళి సురేష్, మోత్కూరు నరసింహ చారి ఎనన్నికయ్యా రు. అనంతరం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ జీవి శ్రీనివాస్‌ను పలువురు శాలువాతో సత్కరించారు.

డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపాలి



సైకిల్‌యాత్రలో పాల్గొన్న డీవైఎఫ్ఐ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేశం అన్నారు. గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై యువతను చైతన్యం చేసేందుకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువచైతన్య సైకిల్‌యాత్ర గురువారం మండలంలోని ధర్మారెడ్డిపల్లి, వంకమామిడి, దంతూర్, జిబ్లక్‌పల్లి, దోతిగూడెం, భీమనపల్లి గ్రామాల మీదుగా సాగి సాయంత్రం పోచంపల్లి పట్టణానికి చేరుకుంది. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి కవిడె సురేశ్, దుబ్బాక జగన్, శ్రవన్, ఎండీ సోహేల్, శ్రీనివాస్, హర్షవర్ధన్‌రెడ్డి, రజనీకాంత్, అనిల్ పాల్గొన్నారు.

న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి



చౌటుప్పల్: కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

చౌటుప్పల్ : న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో న్యాయవాది ఎం.కిషోర్‌పై జరిగిని దాడిని నిరసిసస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. న్యాయవాది ఎం.కిషోర్‌పై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాపోలు వేణు, కోశాధికారి జెల్ల రమేష్, లైబ్రరీ కార్యదర్శి జక్కర్తి శేఖర్, మహిళా ప్రతినిధి జ్యోతి,సభ్యుడు ఖయ్యూంపాష, ముత్యాల సత్తిరెడ్డి, ఊడుగు శ్రీనివాస్, తడక మోహన్, తాడూరి పరమేష్, కానుగుల వెంకటయ్య, శ్రీశైలం, రాఘవేంద్ర, భరత్‌చంద్ర, సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చెస్ పోటీలు



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో డాక్టర్లు నిరజ్‌కుమార్, అశోక్ వర్ధన్, ప్రిన్సిపాల్ చంద్రమౌళి



చెస్ ఆడుతున్న విద్యార్థినులు

భువనగిరి: పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయం హైదరాబాద్ ప్రాంతీయ స్థాయి అండర్ 14,17,19 బాల బాలికల చదరంగం పోటీలు గురువారం ముగిశాయి. పోటీల్లో హైదరాబాద్ రీజియన్ పరిధిలోని 74 కేంద్రీయ విద్యాలయాలకు చెందిన 172 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో బీబీనగర్ ఎయిమ్స్ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ నిరజ్‌కుమార్, ప్రొఫెసర్ అశోక్ వర్ధన్ పాల్గొని మాట్లాడారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ చంద్రమౌళి, ఉపాధ్యాయులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : రంగా రెడ్డి జిల్లాలో ఈ నెల 21,22 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం మహా సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు బోలగాని సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బుల రాజు, ప్రధాన కార్యదర్శి బీరకాయల మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాక సంజీవ, డిప్యూటీ కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి బహుపేట వెంకటయ్య, జిల్లా కమిటీ సభ్యులు సామల శోభన్ బాబు, చిగుర్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

భువనగిరి: స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, జిల్లా ఎన్నిక సహ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, చిక్క కృష్ణ, నాయకులు దాసరి మల్లేశం, పాశం భాస్కర్, పోతంశెట్టి రవీందర్, పడాల శ్రీనివాస్, సీఎన్ రెడ్డి, పడమటి జగన్మోహన్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, అచ్చయ్య, పట్నం శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి పాల్గొన్నారు.